TO :


యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

RNI APTEL / 2006 / 17980 Website : christavanaadu.weebly.com

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

| సంపుటి :13 | సంచిక : 2 | 2018 సెప్టెంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : ₹ 5 |
| --- | --- | --- | --- | --- |
| Vol | No | September | Pages | Rs |


CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM Post Box No. : 2, Adarsh Nagar (Po), Visakha - 530 040



● christavanaadu@gmail.com ● facebook.com/christavanaadu ఎడిటర్ : వై.కనకరాజు

● Christavanaadu App @ Play Store Br.YKR : 7981542666 | Br.YLR : 9985656511 | Br.YDR : 9866113513


ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు. ★

పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని చదివారుగా. తండ్రియైన దేవుడు కనబడే కనబడని అనంత విశ్వానికి 'సర్వాధికారి'యనుట ఆస్తికులకు ఆమోదయోగ్యమే. మరి ఆ వాక్యమేమో ప్రభువైన యేసుక్రీస్తుని 'సర్వాధికారి'యైన దేవుడంటుంది. అంతేగాక ఆయన నిరంతరం స్తోత్రార్హుడనియు అంటుంది. వేటిపై యేసుక్రీస్తు 'సర్వాధికారి'? తెలుసుకుందాం!

ఎవరైనా 'సర్వాధికారి' అన్పించుకోవాలంటే 'అన్ని' ఆధిక్యతలు కలిగుండాలి. 'కొన్ని' ఉంటే సరిపోవు. మనుషుల్లో ఎవరైనా సాధారణంగా కొన్ని ఆధిక్యతలనే కనబర్చగలరు. అన్నిట్లో ఆధిక్యత కనబర్చుట అసాధ్యంగానే అన్పిస్తుంది. అది చరిత్రలో అనేకమంది జీవితాల్ని చదివినా లేదా పరీక్షించి చూచినా మనకు ఇట్టే తెలిసిపోతుంది. అయితే శరీరధారియైన దేవునిగా విశ్వవ్యాప్తంగా పూజించబడుతున్న యేసుక్రీస్తు జీవితం అందుకు భిన్నంగా కన్పడుట పరిశుద్ధ గ్రంథంలో స్పష్టంగా చదువగలం, గ్రహించగలం.

2 లో



కోరికలు కోరి ఆరాధించేవారు బిజినెస్‌మెన్సే గాని భక్తులు కారు

డా.కందాడై రామానుజాచార్యులు



శ్రేష్ఠమైనదేదీ తొందరగా రాదు. ఆలస్యమౌతుంది

బ్రదర్ పి.ఐజక్

హైదరాబాద్



మనుష్యుల్ని చదివినవాడు వేదాంతి అయినా అవుతాడు లేదా వ్యాపారి అవుతాడు

రాజేంద్ర ప్రసాద్

'ఆ నలుగురు' చిత్రంలో




బిషప్ ఎం.మోహనరావు దంపతులు

12 సం॥లు పూర్తిచేసుకొని 13వ, సం॥లో ప్రవేశించిన 'క్రైస్తవనాడు'పేపరుకు, బ్రదర్ వై.కనకరాజు కుటుంబీకులకు మా ప్రార్థనాపూర్వక ఆశీర్వాదాలు

క్రైస్ట్స్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్, విశాఖపట్నం.



బిషప్ ఎస్.కె.కె.మహంతి దంపతులు

13వ, సం॥లో ప్రవేశించిన 'క్రైస్తవనాడు'పేపరుకు శుభాకాంక్షలు

సిఎల్‌సి చర్చ్ గాజువాక, విశాఖపట్నం.


## ప్రముఖ విద్యావేత్త.. 'జనసేన' నాయకులు 'ఆలీవర్ రాయి'కి భీమిలి నియోజకవర్గంలో పెరుగుతున్న మద్దతు!



◆ జనసేనకు పెరుగుతున్న జనాదరణ

◆ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు

అందుక్కారణం - ఆలీవర్ రాయి గతంలో ఏ అధికారం లేకున్నా మాకెంతో దన్నుగా ఉండి అన్ని రకాల సహాయసహకారాలు అందించేవారు అలాంటిది ఇప్పుడాయన్ను మా నేతగా ఎన్నుకుంటే అంతకుమించి సేవలందిస్తారన్న నమ్మకం మాకుందన్నది ఆ నియోజకవర్గంలో బలంగా వినబడుతోంది.

(ప్రత్యేక ఇంటర్వ్యూ 5లో)








రెవ.డా.డి.ఎస్.ఎన్.రాజు గారి కుమార్తె కుమారి లిల్లీ వివాహం బిషప్ సుధీర్ కె.మహంతి దంపతుల చిన్న కుమారుడు అభిషేక్ పాల్‌తో సెప్టెంబర్ 11న, కుమారుడు లివింగ్‌స్టోన్‌రాజు వివాహం అస్సాంకు చెందిన కుమారి పల్లబితో సెప్టెంబర్ 18వ తేదీన వరుసగా జరగడం మాకెంతో సంతోషం. వారి వివాహ జీవితం సుఖసంతోషానందాలతో వర్ధిల్లాలన్నది మా ప్రార్థనయైయున్నది.

- సేవకులు, నాయకులు, బంధుమిత్రులు మరియు 'క్రైస్తవనాడు' కుటుంబాలు (ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు)

## సామ్యూల్ కర్మోజి విదేశీయానం!



విశాఖపట్నం : మిరకల్ సంస్థ వ్యవస్థాపకులు బ్రదర్ సామ్యూల్ కర్మోజి వాక్య పరిచర్య నిమిత్తం అమెరికా వెళ్లారు. చాన్నాళ్లగా వారికి అక్కడి విశ్వాసుల దగ్గర్నుంచి ఆహ్వానమున్నా ఇక్కడున్న పరిచర్యను బట్టి వీలుపడలేదని తెలుస్తోంది. ఎట్టకేలకు ఇప్పుడు వీలుచూసుకుని వాక్యమందించడానికి వెళ్లారని తెలుస్తోంది.

## ఆల్ ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రారంభం!




గుడివాడ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించబడిన ఆల్ ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో సేవలందించేందుకు అధ్యక్షులు మందా సువర్ణబాబు నిర్ణయించారు. ప్రధాన కార్యదర్శి జి. శ్యాంబాబు తదితరులు వారి నిర్ణయాన్ని బలపర్చారు.






సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★


(మొదటిపేజీ తరువాయి ) ఆయన జననం నుండి మరణం వరకూ వ్రాయబడిన చరిత్ర ఆశ్చర్యం.. ఆశీర్వాదకరం. మరణం తర్వాత పునరుత్థానులైన విధానం అద్వితీయం.. చరిత్రలో సంచలనం. అనగా అటువంటి జీవన విధానం గలవారెవరూ యేసుక్రీస్తుకు ముందు తర్వాతా చరిత్రలో లేరన్నది సత్యదూరంకాదు. మరణించిన మానవుడు లేస్తాడని, లేచి అనేకులకు కన్పడి తన్నుతాను బయల్పరచుకుంటారన్న ఊహే ఏరచయితకు రాదు రాలేదు. ఎందుకనగా ఏ మానవుడూ అటువంటిదాన్ని ఊహించలేడు కాబట్టి. ఎందుకు ఊహించరంటే ఏ తరంలోను ఓ మనిషి చనిపోయి మరలా తాను చెప్పినట్లు జీవించుట చూడలేదుగాబట్టి. అలా జరుగుట అప్పట్లోనే కాదుగాని ఇప్పటివరకూ ఎవరూ చూడలేదు. అందువల్ల అసాధ్యాలను సుసాధ్యాలుగా ఊహించి ఎవరు వ్రాసినా అది కల్పితమే అవుతుంది. యేసుక్రీస్తు వారిది 'చరిత్ర'. చరిత్ర నిరూపణకు నిలబడుతుంది. ఊహలు కొట్టివేయబడతాయనుటలో సందేహమే లేదు. ఊహలన్నవి చరిత్ర సత్యాలు కానేరవు. ఆయా సమయాల్లో మనసుల్ని రంజింపజేస్తాయేమోగాని పరిశీలనలో వెలవెలబోతాయి. కాబట్టి చరిత్రకారులు వాటిని లెక్కలోకి తీసుకోరు. కాలాన్ని రెండుగా విభజింపబడుటకు ఆధారపురుషులైన యేసుక్రీస్తు 'సర్వాధికారి'! చరిత్రను వ్రాయాలంటే యేసుక్రీస్తు శకంలోనే వ్రాయాలి. చరిత్ర కాలాన్ని క్రీస్తుపూర్వం, క్రీస్తుశకంగా తన పేరున విభజించుకొన్న యేసుక్రీస్తు అద్వితీయులు. అనగా అట్టివారు ఇప్పటి వరకు జన్మించిన మనుషుల్లో లేరు. ఇకపై ఉండబోరు అనుట అతిశయోక్తి కాదన్నది కోట్లాది క్రైస్తవుల ప్రగాఢ నమ్మకం. 'శకపురుషుడు' అని ఎవర్నైనా వారెంతటి వారైనా సంబోధించలేం. మన దేశంలో రాజుల పేరున వారి వంశాల పేరునా కొన్ని శకాలు చరిత్రలో వ్రాయబడుట చూస్తాం. అవన్నీ కాలగర్భంలో కలిసి పోయాయి. ఎన్నటికీ చెరిగిపోని, కొట్టివేయబడని కాల గర్భంలో కలిసిపోని రీతిన క్రీస్తుశకం మనకు కన్పడుతోంది. ఆలోచిస్తే అది మన కన్నులకు ఆశ్చర్యం కల్గిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగానున్న లోకులందరూ ఆయన శకాన్ని ఆమోదించుట ఆలోచించు వారికి ఆశ్చర్యం కల్గించకమానదు. యేసుక్రీస్తు శకస్థాపనకై యుద్ధాలు చేయలేదు. రక్తపాతం సృష్టించుటెరుగరు. అనాడున్న వారి శిష్యులు అందుకు భిన్నంకాదు. మరెలా సాధ్యమయింది?! అది సత్య దేవుని నిత్య సంకల్పమని పరిశుద్ధ గ్రంథంలో యేసుని గూర్చి ధ్యానించు వారికిట్టే అవగాహనౌతుంది.




**పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి 'సమస్త జనులను' 'శిష్యులను'గా చేయుడి. ★**

పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిందాన్ని బట్టి ఆయన్ని అనుసరించినవారిని తండ్రియైన దేవుని యొద్దకు చేర్చుటకు పరలోకంపైనా, క్రీస్తు శకంగా నరలోకంపైనా ఆయన అధికారం స్పష్టంగా కన్పడుతోంది. పై వాక్య ప్రకారం యేసు భూమ్మీద తనకధికారం ఇవ్వబడిందన్నారంటే, ఆయనకా అధికారం దేవుడే ఇచ్చినట్లు పరిశుద్ధ గ్రంథాన్నిబట్టి గ్రహించగలం. దేవుడే లోకాలను కలుగజేసి పాలిస్తున్నారని ఆస్తికుల నమ్మిక. కాబట్టే యేసుక్రీస్తుని 'సర్వాధికారి'గా క్రైస్తవులు భావించి ఆరాధిస్తారు. ఆయన ఇచ్చిన ఆజ్ఞనుబట్టి పరిశుద్ధ గ్రంథంలోగల సంగతులద్వారా లోకానికి ప్రకటిస్తుంటారు. అట్టి భాగ్యాన్నిచ్చిన 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తుంటారు.

# విశ్వాసులకు మేలుకొలుపు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

హడ్సన్ టేలర్ మిషనరీగా చైనాలో పరిచర్య ప్రారంభించిన తొలి దినాలవి. ఇంగ్లండ్‌కు చెందిన ఆయిల్ కంపెనీ తమ ఆయిల్‌ను తీరిక సమయాల్లో చైనాలో పరిచయం చేసి మార్కెటింగ్ చేస్తే చాలా పెద్దమొత్తాన్ని పారితోషికంగా ఆయనకు ఇవ్వజూపింది. అయితే టేలర్ అందుకు ఒప్పుకోలేదు. దాన్ని రెట్టింపు చేసినా పట్టించుకోలేదు. పదింతలు చేసినా పలకలేదు. 'ఇంత పెద్ద మొత్తం మీకు తక్కువనిపిస్తోందా?' అని వారు ప్రశ్నించగా 'దేవుడు నాకప్పగించిన మహత్తర కార్యం ముందు మీరిచ్చేదెంతైనా చాలా చిన్నదే' అని ఆయన జవాబిచ్చారు.

సకల ప్రలోభాలకూ అతీతంగా నిర్మొహమాటమైన పరిచర్య చేసి దేవునికి మహిమ తెచ్చిన ప్రవక్త బాప్తిస్మమిచ్చిన యోహాను. దేవునికన్నా మతానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ దైవిక విద్రోహానికి పాల్పడుతున్న నాటి మతాచార్యులను సర్పసంతానమా! అని సంబోధించి వారి వేషధారణను ఆయన ఎండగట్టాడు. 'బోధలు చేయడం కాదు ముందు మారుమనసు పొందండి' అంటూ ఆయన వారిని హెచ్చరించాడు. సాక్షాత్తుగా రోమా ప్రభుత్వ గవర్నర్ అయిన హేరోదు వ్యభిచార జీవితాన్నే ప్రజలందరి సమక్షంలో కడిగిపారేసాడు. తల్లిదండ్రుల ఏకైక కుమారుడుగా సకల సౌఖ్యాలు అనుభవించగల తన వైభవస్థితిని పక్కనపెట్టి దేవుని ఆజ్ఞ మేరకు అరణ్యంలో మిడతలు, తేనె తింటూ ఒంటె రోమాల వస్త్రాలు ధరిస్తూ అడవి మనిషిలా బతికాడు. తన ప్రబోధాల ద్వారా వేలాది మందిని ఆకట్టుకుని వారికి బాప్తిస్మమిచ్చాడు. యేసు ప్రభువు కూడా ఆయన చేతులతోనే బాప్తిస్మం తీసుకున్నాడు. రక్షకుని రాకను ఆవిధంగా తన జీవితం అనే పరిచర్య ద్వారా, దైవిక శక్తితో నిండిన తన ప్రబోధాల ద్వారా సరాళం చేసాడు. యోహానుకు సాటియైన వారు లేరంటూ యేసు ప్రభువే ఆయన్ని శ్లాఘించాడు. (లూకా 7:28) ప్రలోభాలకు అతీతంగా జీవించేవారే ప్రభువుకు మహిమ తేగలుగుతారు. ఎంతో శక్తివంతమైన గవర్నర్‌లను, మతాచార్యులను కూడా సవాలు చేయగలిగిన ధైర్యం, స్థైర్యం యోహానుకెక్కడిది? అలనాటి నాగరిక సమాజానికి నావికులైన వాళ్ళంతా ఒక అడవి మనిషి మాటలకు ఎందుకంత హడలిపోయారు? ఆ శక్తి ఆయన ఆశ్రయించిన ప్రభువుది, ఆయన గడిపిన సాక్ష్యభరిత జీవితానిది. శూలాల్లాంటి అతని మాటలకు తట్టుకోలేక వాళ్ళంతా కలిసి కుట్రచేసి యోహానుకు శిరచ్ఛేదనం చేశారు. కాని చరిత్ర నుండి మాత్రం ఆయన పేరును చెరిపివేయలేకపోయారు.

అన్యాయాన్ని, అధర్మాన్ని ఎదిరించే వారికి వ్యతిరేకంగా అప్పుడూ, ఇప్పుడూ కూడా సాతాను వాడే ఆయుధాలు – కుట్రలు, సంఘబహిష్కరణలే!! అప్పటి సర్పసంతానమూ, హేరోదులూ ఇప్పటికీ చర్చిల్లో ఉన్నారు. అయితే వారు తమ అరచేతిని అడ్డుపెట్టినంత మాత్రాన 'సత్యం' అనే సూర్యోదయం మాత్రం ఆగదు. 'మారు మనసు పొందండి' అనే బోధలకు బదులుగా 'దేవునికి డబ్బివ్వండి' అనే దుర్బోధలే ఈనాడు అంతటా ప్రతిధ్వనిస్తున్నాయి. మహదైశ్వర్యవంతుడైన దేవుని స్థాయిని, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గరి బిచ్చగాళ్ళ స్థాయికి దిగజార్చిన ఘనత ఈ నకిలీ ప్రసంగికులదే. అందుకే.... విశ్వాసులందరికీ ఇది మేలుకొలుపు.

---

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

---

**"సేవకులంటే - ఒక సమూహాన్ని నడిపిస్తున్న నాయకులు. మరొక సమూహాన్ని దేవుని యొద్దకు నడిపే కర్తలు"** అంటూ పాస్టర్ ఎ.రాజ్‌కుమార్ విశాఖలో ఓ పాస్టర్స్ ఫెలోషిప్‌లో మాట్లాడుతూ అనేక చట్ట సంబంధ విషయాలనూ సేవకులకు తెలిపారు. వారు అడ్వకేట్‌గానూ సేవలందిస్తున్నారు. నాటి ప్రసంగంలో వారు చేసిన సూచనలు ప్రస్తుత పరిస్థితుల్లో క్రైస్తవ సేవా పరిచర్యలకు ఎంతో ఉపకరిస్తాయని సేవకులు నాడు భావించారు. ఆ వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'లో పాఠకులకు అందించగలం. చట్టప్రకారం సేవ జరిగించేందుకు అవసరమైన సంగతులను 'క్రైస్తవనాడు' అందిస్తూనే ఉంటుంది. కాబట్టి 'క్రైస్తవనాడు' పేపర్లను మిస్సవకుండా చదవాలని పాఠకులను ఈ సందర్భానా కోరుతున్నాం **– ఎడిటర్.**

---

13వ, సంవత్సరంలోకి ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరు పరిచర్యకు, ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు దంపతులకు, వారి కుటుంబీకులకు మరియు వారి సిబ్బందికి

## మా అభినందనలు

**పాస్టర్ ఎ.రాజ్‌కుమార్,** అడ్వకేట్
విశాఖపట్నం



---

<u>పాఠకులకో విన్నపం!</u> **'క్రైస్తవనాడు' పేపర్లో కొన్ని ఆర్టికల్స్ గురించి, మరనేక వాక్యానుసార వివరణలు, విషయాలపై "రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో" అనిగాని, 'త్వరలో' అనిగాని ప్రకటింపబడుతున్న సంగతి పాఠకులైన మీరు గమనించే ఉంటారు. ఆ యా విషయాలు మేమన్నట్లే వీలునుబట్టి ప్రచురిస్తూనే ఉన్నాం గమనించగలరు. వాటిలో మరికొన్నింటిపై పాఠకుల్లోగల ఆసక్తి, స్పందనబట్టి ప్రచురిస్తుంటాం. అయితే అటువంటి వాటిని గురించి పాఠకులు అడిగితే తప్పక ప్రచురించగలం. అలాగే, దుర్బోధలు చేస్తున్న బోధకులపై 'క్రైస్తవనాడు'లో ఏ ఆర్టికల్ ప్రచురించబడినా దానిపై ఆ యా బోధకులు ఖండనలిచ్చినా లేక ఉత్తరాల ద్వారా పాఠకులైన మీరు కోరినా తప్పక ప్రచురించగలమని మరోసారి ఈ సందర్భానా తెలియజేస్తున్నాం - బ్రదర్ వైకెయార్.**

● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● facebook: christavanaadu
● Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 ● Br Y L Raviraju : 9985656511
● Br Y Dhana Raju : 9866113513


**<u>ANDHRA PRADESH :</u> CHRISTAVANAADU,**
13 - 237, AMBEDKAR NAGAR, OLD POLICE STATION CENTRE,
NR. TIC POINT, ARILOVA, VISAKHAPATNAM - 530 040.

**<u>TELANGANA :</u> CHRISTAVANAADU** C/O A.PREM KUMAR,
1-5-89/6, CSI MISSION COMPOUND, SADASIVPET,
SANGAREDDY DIST - 502 291.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

**సత్యవాక్య పోరాటంలో...**
**13వ సంవత్సరం తొలి పేపరు**

బ్రదర్ వై కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.

# నా కన్నులకు ఆశ్చర్యం!



దేవుని ఆకర్షణ.. ప్రభువైన యేసునొద్దకు చేరిస్తే.. ఆయన నా జీవితాన చేసిన.. చేస్తున్న ఓ అద్భుతం 'క్రైస్తవనాడు' పేపరని చెప్పకతప్పని పరిస్థితి. అవును! అది లేకుంటే గత 12 ఏండ్లగా నన్నభిమానిస్తూ.. ప్రార్థిస్తూ.. ప్రోత్సహిస్తుస్తూ.. ఆపై హెచ్చరిస్తూ నాతోబాటు మా అందర్నీ మున్ముందుకు నడిచేట్లు చేస్తున్న మీరు మాకెలా పరిచయమయ్యేవారు? అనేకమందిని ఈ పరచర్యకు సాక్షి సమూహాలుగా ఏర్పరచిన 'దేవునికి స్తోత్రము'. ప్రోత్సహిస్తున్న మీ అందరికీ మా వందనాలు. 'క్రైస్తవనాడు' పేపరుదో 'ప్రత్యేకశైలి', 'పక్షపాతంలేని పక్షపత్రిక', 'నూరు శాతం నిజాల్నే రాస్తుంది', 'సేవకుల్లో మార్పును కోరుతుంది', 'వ్యక్తగత ద్వేషాలుండవు', 'సత్యానుసార వివరణలే ఆ కుటుంబం రాస్తుంది' అన్న అనేకరకాల సాక్ష్యాలు మీరిస్తుంటే.. యేసుక్రీస్తు మా యెడల చేసిన కార్యాలు 'నా కన్నులకు ఆశ్చర్యం' కలిగిస్తూనే ఉన్నాయి. ఇకపైనా అవలా సాగుతుంటాయన్నదే మా అచంచల విశ్వాసం. మేమేనాడూ మోసకరంగా దైవ వాక్య వివరణలు ఇవ్వలేదు. ఇవ్వబోము. ఆ విధంగా దండుకుని సొమ్ములు చేసుకునే మానసిక హీనస్థితిని దరిజేరనివ్వము. 'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పటి నుండి నేటి వరకు మమ్మల్ని ఈ విషయంలో వేలెత్తి చూపలేరన్న భరోసా కలిగున్నవారం. అందుక్కారణం - మా జీవన విధానమే!

**అందుకోచిన్న రుజువు - పాఠకులయొద్ద కనీసం 'జీవితచందా' రూపాన దండుకొనే సాహసాన్నే నేటికీ చేయలేకపోతున్నాం.. ఏనాటికీ చేయం కూడాను. అది దేవుని వాక్య విరుద్ధం కాబట్టి. ఆ వివరణ గత 'క్రైస్తవనాడు'ల్లో ఇచ్చాం. పాఠకులకు ఇది చిన్నదిగానే అన్పించొచ్చు.. సుమారు పదివేలమంది పాఠకుల దగ్గర దండితే ఎంతౌతుందో లెక్కగట్టండి!? ఇంకా ఎక్కువగానే నాకు పరిచయస్తులున్నారుగా! వారందరి దగ్గర దండితే? దేవుడు దీవించాడండీ అని ఆ మోసకరమైన సొమ్ముతో ఆస్తులు పోగేసుకుంటే? ఆలోచిస్తే అప్పుడు మీకు దొంగలెందరో ఇట్టే దొరికిపోతారు. ఏమంటారు?**

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి ★

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

| CHRISTAVANAADU | Y.DHANA RAJU |
|---|---|
| Andhra Bank | State Bank of India |
| *Current A/C* : 13 96 111 00 00 00 52 | S/B A/c No.: 34513409917 |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురించగలం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కావద్దని కోరుతున్నాం.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
ఎచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## *యోబు గ్రంథం నుంచి...*

*మనుష్యులు చీకటికి అంతము కలుగజేయుదురు* ★

పై మాట నేటి మన జీవితాలలో అక్షర సత్యంగా నిరూపించబడింది. రాత్రివేళలలో మనుష్యులు పగటి వలే పని చేసుకొనునట్లేగాక రాత్రి వేళలలో క్రీడా కార్యక్రమాలు జరుగుటా మనకు తెలుసు. విద్యుత్తు, దీపాలు కనిపెట్టిన మనుషులు తరువాత ప్రపంచ జీవన విధానమే మారిపోయింది. దేవుని గ్రంథంలో వ్రాయబడిన పైమాట చూసి ఆ రోజులలో అప్పటివారు ఎంతో ఆశ్చర్యపోయి ఉండవచ్చు. అప్పటికి వారు ఆ మాట నెరవేర్పు చూడలేదు. ఆ మాట ఇప్పుడు మన జీవితాలలో నెరవేరింది.

జనులు తిరుగు స్థలములకు చాలా దిగువగా మనుష్యులు సొరంగము త్రవ్వుదురు ★

ఈ రోజు బంగారమైన, వెండైనా, మరేలోహమైనా, ఆఖరుకు బొగ్గైనా మనకు లభించాలంటే సొరంగాలు త్రవ్వి తీయవలసిందే కాని భూమిపై అవి లభించవు. కోలారు గనులు కాని, సిగరేణి బొగ్గు గనులు భూమికి ఎంతో లోతుగా త్రవ్వుతూ తీయుట మనకు తెలిసిన నిజం కొన్ని నగరాల్లో మెట్రో రైలు ప్రయాణం సొరంగ మార్గాల ద్వారానే. దేవుని గ్రంథంలో గల పైమాట నెరవేర్పు ఇప్పటి మన జీవన విధానంలో కొత్తేమీ కాదు, పాతవిషయమే.

నీళ్ళు ఓడిగిలిపోకుండ వారు జలధారలకు గట్టు కట్టుదురు ★

ఈ రోజు ప్రపంచ దేశాలు ఒకరివి చూసి ఇంకొకరు నదులపై డ్యాములు నిర్మించి నీటిని నిలువ చేసి ఉంచుట మనకు తెలుసు. నదీ జలాలు వ్యర్థముగా సముద్రంలో కలువకూడదని ఆనకట్టలు కడుతున్నారు. ఆ నీటిని పంట పొలాలకు, త్రాగునీటి అవసరాలకు వాడుట మనకు తెలిసిన సంగతే. ఈ మధ్యే చైనా దేశంలో కట్టిన అతి పెద్ద డ్యాము గురించి టీవీలలో చూపించారు. పాత డ్యామును విరగగొట్టుట కూడా చూపించారు. మన రాష్ట్రంలోనే ఇప్పుడు ప్రభుత్వం అత్యధికంగా ఇటువంటి డ్యాములు కట్టి ప్రజావసరాలు తీర్చుటకు చిత్తశుద్ధిగా పని చేస్తున్నట్లు ప్రకటించుట ప్రతి దినం మనం టీవీలలో, పేపర్లలో చూస్తుంటాము.

భవిష్యత్తులో మానవులు ఎలా ఉంటారు, ఏమి చేస్తారు అని మానవ మాత్రులెవ్వరూ చెప్పలేరు. ఇది కాదనలేని నిజం. భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడే అని ఆస్తికులు నమ్ముట తప్పు కాదు సుమా.. పరిశుద్ధ గ్రంథం ద్వారా భవిష్యత్తు చెప్పిన దేవుడు మానవులచే ఎల్లవేళలా పూజార్హుడు. పరిశుద్ధ గ్రంథంలో ఇటువంటివనేక దేవుని మాటలు కలవు. మీ 'క్రైస్తవనాడు' వాటిని ధారావాహికంగా ప్రచురిస్తుంది.

మీకు తెలిసినవి మీరు కూడా పంపి సహకరించండి. అనేకులకు మేలుకరంగా పరిశుద్ధ గ్రంథం యొక్క ఔనత్యాన్ని లోకానికి తెలియచేయు వారిలో మీరు ఒకరవ్వండి.

భూమిని దాని స్థలములో నుండి కదలించువాడు ఆయనే ★

మానవులు చాలాకాలం క్రితం వరకు ఈ భూమి కదలదని సూర్యుడే భూమిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తాడని నమ్మేవారు. నేటి విజ్ఞాన వేత్తలు భూమి కదులుతుందని ఆనాడు పరిశుద్ధ గ్రంథం నందు వ్రాయబడిన మాట నిజమని అందరూ తెలుసుకునేటట్లు నిరూపించుట మనకు తెలుసు.

శూన్యమండలముపైని భూమిని వ్రేలాడచేసెను ★

భూమి బల్లపరుపుగా ఉందని భూమి ఎక్కడుందో తెలియని రోజులలోనే భూమి శూన్యంలో వ్రేలాడుతుందని వ్రాయబడిన పరిశుద్ధ గ్రంథం నందు వచనం మానవులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. అది నిజమని నేటి దినాలలో మనందరకు తెలిసిన సంగతే.

పర్వతములను వాటి కుదుళ్ళ సహితముగా బోర్లద్రోయుదురు ★

ఈ విషయం నేటి మన జీవితాలలో చూస్తున్నాం. రకరకాల యంత్రాలు కనిపెట్టి మనుష్యులు పర్వతాలకు పర్వతాలనే తీసివేస్తున్నారు. రోడ్లను నిర్మిస్తున్నారు. క్వారీ కొరకు త్రవ్వేస్తున్నారు.

బండలలో వారు బాటలు కొట్టుదురు ★

ఎన్నో పర్వతాలమీద గల ఇళ్ళకు, ఆలయాలకు, ప్రసిద్ధి స్థలాలకు మనుష్యులు బండలమధ్య రోడ్లను నిర్మించుట మనకు ఇప్పటికాలంలో తెలియని సంగతికాదు.

గాలికి ఇంతబరువు ఉండవలెనని ఆయన నియమించినప్పుడు ★

నేటి ఆధునిక శాస్త్రవేత్తలు గాలికి కూడా బరువుందని నిరూపించు వరకు పైమాట లోకాన్ని ఎంతో గలిబిలి చేసి ఉండవచ్చు. గాలికి బరువుంటుందని సామాన్యులు ఊహించలేరు.

భూమి లోపల అగ్నిమయమైనట్లుండును ★

భూమి లోపల అగ్ని (అత్యధిక ఉష్ణోగ్రత) ఉందని, అది ఇనుప శిలలను కూడా కరిగించేంత గొప్పదని, అగ్ని ద్రావకం వలే మరుగుతుందని శాస్త్రవేత్తలు నేటి దినాలలో చెప్పిన విషయం జగద్వితం.

ఆనాటి మనుష్యులకు అందని సంగతులు మీరు చదివారు. అవి ఈనాడు మానవులు విజ్ఞానంతో నిజమని నిరూపించారు. ఎటువంటి యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం లేని రోజులలో వ్రాయబడిన పైమాటలు కల్పనాకథలని కొట్టివేయుటైనా, అనుకొనుటైన పొరపాటు. అవి దేవుని మాటలు. ఆయనే బయలుపరచగా ప్రవక్తలు వ్రాసినవవి. వాటిని చదివి గ్రహించిన వారెవరైనా ఆ సంగతులు మానవ జ్ఞానానికి అతీతమైనవని చెప్పక తప్పరన్నది క్రైస్తవ పండితుల ప్రగాఢ నమ్మకం.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**సం॥ చందా ₹ 200.** చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోగలరు. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించగలరు. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరు. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించుటయేగాక మీ పరిచర్య వివరాలూ తెలిపి ప్రచురింపజేసుకోగలరు.



## సేవకు సాక్ష్యం!

సువార్త పరిచర్యలో రాష్ట్రాలు దాటిన సాక్ష్యం కలిగున్న శ్రీమతి **పారుపల్లి వసంత కుమారి** గారు గతనెల 8వ తేదీన ప్రభువునందు నిద్రించారు. వీరు విశాఖజిల్లా తగరపువలస ప్రాంతంలో సేవచేస్తున్న **పి.జేమ్స్ డేవిడ్** గారి శ్రీమతి. వీరు చేసిన సేవా పరిచర్యలు గురించి ఆమెనెరిగినవారితోబాటు వారి కుటుంబీకులు వెలిబుచ్చుతున్న అభిప్రాయాల్నే సాక్ష్యాలుగా తదుపరి పేపర్లో 'క్రైస్తవనాడు' పాఠకులు చదువగలరు.




We are happy to knowing that your great magazine **CHRISTAVANAADU** has completed it 12 years of dedicated services to many Christians and non Christians across India. We wish all of you a grand dedication of 13th year enterence and all the blessings to be recived by God to each one of you for your dedicated services in coming each day of the 14th year! God bless

**Rev.Dr.V.Sukumar**
*Karuna Nilayam*
Vizianagaram

### శుభాభినందనలు



12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ, సం॥లో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరు పరిచర్యలకు మరియు మా మిత్రులు ఎడిటర్ కనకరాజుగార్కి
ఇవే మా శుభాభినందనలు

**వై.రామ్ మోహనరావు**
లివింగ్‌స్టోన్ మినిస్ట్రీస్, విశాఖపట్నం.



13వ, సం॥లో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరు పరిచర్యలకు మరియు మా మిత్రులు ఎడిటర్ కనకరాజు దంపతులు మరియు వారి పిల్లలు పేపరు తదితర పరిచర్యల యెడల నిబద్ధత కలిగి పనిచేయుటనుబట్టి వారిని అభినందిస్తున్నా. తండ్రియైన దేవుని ప్రేమ మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు కృప వారి పరిచర్యలను మరింత విస్తరింపజేయాలని ప్రార్థిస్తూ.. వారిని దీవిస్తున్నా.

**డా.లూక్**
జీసస్ హీల్స్ మినిస్ట్రీస్, కంచరపాలెం, విశాఖపట్నం.

### పాస్టర్ శామ్ కుమార్ గారి పరిచర్యల ఫోన్ నెంబర్స్




| | |
|---|---|
| ప్రతి రోజు వాక్యము కావలయునన్న (వాట్సప్ సందేశాలు) | 93 98 23 71 86 |
| ప్రార్థనా సహాయం కొరకు (ప్రేయర్ టవర్) | 77 30 88 00 88 |
| మీ పిల్లల వివాహ సంబంధముల కొరకు (మ్యారేజ్ బ్యూరో) | 95 81 41 3115 |
| శామ్ కుమార్ గారి ఆఫీస్ నెంబర్లు (ఉ॥ 10-సా॥ 3 గం॥ల వరకు) | 9 666 444 222<br>81 21 333 222 |
| దేవుని సేవ కొరకు (కానుకలు పంపువారు) | 93 98 08 36 96 |




ఒక క్రైస్తవ పత్రిక 12 వసంతాలు నింపుకోవడం సులువైన పనికాదు. దాని వెనుక ఎంతో కృషి పట్టుదల అవసరం. ఈ రెండూ కనకరాజు గారిలో, వారి అబ్బాయిలు లీలా రవిరాజు, ధనరాజు లలో ఉన్నాయి. 'క్రైస్తవనాడు' - భక్తునికి భగవంతునికి అనుసంధానం చేసే పత్రిక. విశాఖలో, తెలుగు రాష్ట్రాల్లో జరిగే ఎన్నో సంగతులను గురించి ఈ పత్రిక ద్వారా నేను తెలుసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

**రెవ.వి.కుమార్‌దాస్**
ఫౌండర్ & ప్రెసిడెంట్ : వెర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇవాంజిలిజమ్.
విశాఖపట్నం.

12 సంవత్సరాలు పూర్తిచేసుకొని 13వ, సంవత్సరంలోకి ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు
**మా అభినందనలు !**



**ఐరిస్ మినిస్ట్రీస్**
బొబ్బిలి, విజయనగరం జిల్లా & విశాఖపట్నం
**రెవ.డా.వింజమూరి విజయకుమార్**




Near State Bank of India, Visakha Eye Hospital Road, Pedawaltair & Seethammadhara, Visakhapatnam.



12 సంవత్సరాలు పూర్తిచేసుకొని 13వ, సంవత్సరంలోకి అడుగుపెట్టిన 'క్రైస్తవనాడు' పేపరుకు **అభినందనలు**

**డా.బి.డేవిడ్ కిరణ్ కుమార్**
క్రైస్ట్ సాల్వేషన్ చర్చ్, అడ్డురోడ్డు, విశాఖ.

పరిచర్య నిమిత్తము, సంఘాల్లో ప్రసంగించేందుకు అమెరికా దేశంలో పర్యటిస్తున్న మా డేవిడ్ కిరణ్ కుమార్‌కు అభినందనలు
- పాస్టర్లు, సంఘపెద్దలు మరియు విశ్వాసులు, విశాఖపట్నం.

పన్నెండు నిండి..
పదమూడులోకొచ్చి..
టీనేజు బాటపై అడుగుపెట్టావు...
థర్టీను నుండి నైంటీను వరకు...
ఏడేండ్ల అభివృద్ధి వరసగా
పొందు...



***Pastor Shalem Israel***
*Mary Florance Nightingale*
*Deva Darshan, Priya Darshini*
జీవజలములు, గాజువాక, విశాఖపట్నం.

13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు మా **అభినందనలు**



పాస్టర్ చంద్రశేఖర్ ఫ్యామిలీ
& క్రైస్ట్ గ్లావియర్ చర్చ్
అగనంపూడి,
విశాఖపట్నం.



13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు గారికి, వారి కుటుంబానికి మరియు వారి బృందమంతటికి
**శుభాకాంక్షలు**

**Er.బి.రాజారావు**, విశాఖపట్నం.


# ప్రముఖ విద్యావేత్త.. 'జనసేన' నాయకులు 'ఆలీవర్ రాయి'కి భీమిలి నియోజకవర్గంలో పెరుగుతున్న మద్దతు!




**బ్రదర్ వైకెయార్ : మీరు గతంలో వైసిపి, టిడిపి పార్టీలలో నడచినవారే! ఎందుకు వీడారు?**

**ఆలీవర్ రాయి :** 2014 ఎలక్షన్లకు ముందు నుంచే వైసిపి ఉనికిని భీమిలి నియోజకవర్గమంతా నిలిపా! ఎలక్షన్స్ జరిగే సమయం వచ్చేటప్పటికి టికెట్ ఇవ్వకపోగా, కనీసం పట్టించుకోనైనా లేదు, పలకరింపుల్లేవు. అంతా దూరం పాటించారు! ఆ సమయంలో టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు రెండుసార్లు పలువరించారు.. సహకరించమన్నారు. ఎటూ కాకుండాపోతానేమోనని ఆయనకు సహకరించా. అంతేగాని టిడిపిలో చేరలేదు.. ఆ పార్టీ ఖండువా వేసుకోనూలేదు.

**వైకెయార్ : ఇప్పుడు జనసేన పార్టీనే ఎందుకు ఎంచుకున్నారు?**

**ఆలీవర్ రాయి :** 'జనసేన' అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో దాదాపు ఓ గంటసేపు మాట్లాడిన తర్వాత ఆయన ఆశయాలు, ఆకాంక్షలు, సిద్ధాంతాలు నచ్చాయి. ఆయన హయాంలో అన్ని వర్గాలు చైతన్యవంతమై, సామాజికంగా అభివృద్ధికి నోచుకోగలవన్న నమ్మకమేర్పడింది. అందుకే మరో ఆలోచనకు తావులేకుండా జనసేన పార్టీలో చేరా.

**వైకెయార్ : భీమిలి నియోజకవర్గ ప్రజల్లో నమ్మకమెలా కలిగిస్తారు?**

**ఆలీవర్ రాయి :** భీమిలి ప్రజలు నన్నిప్పుడు నమ్మడానికి కొత్తగా నే చేయాల్సిందేమీ లేదు. గత 35 ఏండ్లగా ఈ ప్రాంత ప్రజలకు మా కుటుంబం సేవలందిస్తూనే ఉంది. మరి ముఖ్యంగా విద్యారంగంలో మిన్నగా సేవలందిస్తుంది అన్నదేగాక, ఆధ్యాత్మికంగా సామాజికంగానూ మా కుటుంబానికో పేరుందీ ప్రాంతంలో. దాన్ని నిలబెట్టుకొంటూ మరిన్ని రకాలుగా సేవలందించాలంటే రాజకీయ ప్రవేశం తప్పనిసరి అని భావించా.

**వైకెయార్ : క్రైస్తవుల్లో మీ యెడల కలిగున్న భిన్నాభిప్రాయాలకు కారణం?**

**ఆలీవర్ రాయి :** నా వరకు నాకు అందరియెడలా సదాభిప్రాయాలే ఉన్నాయి. అయినా కొందరు విబేధించేవారుండకపోరు. నాడున్న యేసు దగ్గర్నుంచి నేటి ప్రముఖ సంఘ సేవకులు, సంస్కర్తల యెడలా అనేకులు భిన్నాభిప్రాయాలు కలిగుండుట చూస్తున్నాం. అందువల్ల భిన్నాభిప్రాయాలను గమనిస్తూ వాటిలో ఎంతవరకు తీసుకోదగినవో వాటిని తీసుకొంటూ అందర్నీ కలుపుకోగలనన్న ఆశాభావం కలిగున్నా.

**వైకెయార్ : కుల మత పట్టింపులున్నవన్న నేటి సమాజంలో రాజకీయంగా మీ మనుగడెలా సాగుతుందనుకుంటున్నారు?**

**ఆలీవర్ రాయి :** కులమత పట్టింపులు నాకు లేవు. అవి నాకు అసహ్యం కూడాను. వింటేనే కంపరం పుట్టించే విషయమది. అందువల్ల గత 35 ఏండ్లగా కులమత జాతి వర్గ బేధాలు లేకుండానే మా సహాయసహకారాలు అందించేవారం. ఆ విషయం నియోజకవర్గ ప్రజలకు విదితమే! అలాగే కొంత పనిచేసి ఎక్కువ ప్రచారం చేసుకునే కోవకు చెందేవారము కాము.. ఎప్పటికీ అలా కాలేము. ఎక్కువ పనిచేస్తాము. తక్కువ ప్రచారముంటుంది. అదీ మాచే లబ్దిపొందిన ఆ యా ప్రజల మాటల ద్వారానే సుమా!

**వైకెయార్ : కార్యకర్తలు మిమ్మల్ని నమ్మేందుకు మీరిచ్చే భరోసా ఏంటి?**

**ఆలీవర్ రాయి :** నియోజక వర్గంలో ఎక్కడేవిధమైన ప్రాబ్లం ఏర్పడినా నే ముందుండుట కార్యకర్తలు చూస్తూనే ఉన్నారు. ఏ విధమైన సహకారమందించుటకైనా కార్యకర్తలకు నా తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి. ఆ యా పోరాటాల్లో వారికంటే నేనే ముందుండి సమస్యల నెదుర్కోవడం వారు చూస్తూనే ఉన్నారు. అందువల్లే ముందుండి నడిపించే మీరెల్లపుడూ మాకు ఆదర్శమంటుంటారు కార్యకర్తలు. కావాలంటే వారినే అడగొచ్చు. నా నిస్వార్థతే మరింతమందిని ఆకర్షిస్తోందని వారు చెబుతుంటారని వింటుంటా. వారి మాటలే నా పనులకు సాక్ష్యాలై ముందుకు నడుపుతున్నాయి.

**బ్రదర్ వైకెయార్ : జనసేన పార్టీ మిమ్మల్ని గుర్తించడానికి, ఈ ప్రాంతానికి మిమ్మల్ని ఎన్నుకుని బాధ్యత అప్పగించడానికి కారణం?**

**ఆలీవర్ రాయి :** నామీద వారు ముందుగానే ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెచ్చుకున్నారు. ఇక్కడ ప్రజల్లో నాకున్న పట్టు ఏంటి? వారి నమ్మకాన్ని నిలబెట్టగల సత్తా ఉందా అన్నవే కాకుండా మరిన్ని రకాలుగా నన్ను పరిశీలించిన తర్వాతే పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాకీబాధ్యతలు అప్పగించారని నమ్ముతున్నా. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. అందుకు అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నా.. ఉంటాను కూడా!



35 ఏండ్లగా భీమిలి నియోజకవర్గంలో మధురవాడ, భీమిలి, ఆనందపురం, పద్మనాభం ముఖ్యమైనవి. ఈ ప్రాంతాల్లో మా సంస్థలైన 'కేథరిన్ విద్యాసంస్థ', పద్మనాభంలో 'స్ప్రింగ్ ఫీల్డ్స్ విద్యాసంస్థ'ల ద్వారా అనేక రకాలుగా సేవలందిస్తూనే ఉన్నాం. దళితులు, మైనార్టీలకు మేము అండగా ఉండి చేసిన కార్యక్రమాలెన్నో! అవే వారికి మా యెడల నమ్మకం కలిగిస్తున్నాయన్నది మా నమ్మకం. ఇది ఆలీవర్ రాయిని అతి దగ్గరగా ఎరిగిన క్రైస్తవ నాయకుల నమ్మకం కూడాను!

**రాబోయే రోజులే ప్రతి విషయానికి రుజువులు. ఇప్పట్నుంచే ఆలీవర్ రాయి చేస్తున్న పాదయాత్రలు, కార్యకర్తల నమోదు కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని కుదిపేస్తూ ప్రత్యర్థి నాయకులను కలవరపెడుతున్నాయని వింటున్నాం. ముందుముందు మరెలాంటి ప్రణాళికలు వేస్తూ ఆలీవర్ రాయి ప్రజల మనసు గెల్చుకుంటారో వేచి చూడాల్సిందే!**

# ప్రకటన గ్రంథము 13



'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు!
అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!

తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

**4:3** నందు "ఆసీనుడైనవాడు సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు" అని చదువుచున్నాము. సూర్యకాంతము గురించి బైబిల్‌లో ఈ వేద భాగములలో చదువగలము నిర్గమ 28:20, 39:13, యెహెజ్కేలు 28:13, ప్రకటన 4:3, 21:11, 21:18, 21:19తరువాత అనగా ఇది ఎఱ్ఱ రంగులో ఉండును. దీనికి సంబంధించిన వేదభాగములు ప్రకటన 4:3, 21:20, నిర్గమ 28:17, 39:10, యెహెజ్కేలు 28:13, నందు చదువగలము. మరియు ప్రకటన 4:3 "మరకతము వలె ప్రకాశించు ఇంద్రధనుస్సు సింహాసనమును ఆవరించి యుండెను" అని చదువుచున్నాము. ఇంగ్లీషులో And he that the sat was to look upon like a jasper and a sardine stone: and there was a raibow round about the throne, in sight like unto an emerald అని చదువుచున్నాము. ఈ అనునది ఆకుపచ్చ రంగులో ఉండును (ఎమెరాల్డ్) అను మాట ఇంగ్లీషు బైబిల్‌లో ప్రకటన 4:3, 21:19, నిర్గమ 28:17-18, 39:11, యెహెజ్కేలు 27:16, 28:13 నందు చదువగలము.

**4:4** నందు వ్రాయబడిన 24గురు పెద్దల గురించి ప్రకటన 4:10, 5:5-14, 7:11-13, 11:16, 14:3, 19:4 నందు చదువగలము. అనగా దేవుని సింహాసనము చుట్టు 24 సింహాసనములు ఆ సమయములో నిజముగా ఉండును అని గ్రహించాలి. ఈ 24 గురు పెద్దలు ప్రభువు మధ్యాకాశమునకు వచ్చు రెండవరాకడలో రూపాంతరము పొందుకొని పరలోకమునకు ప్రవేశించిన మానవులై యున్నారనియు మరియు వారు దేవదూతలు కారనియు మరము ఇంతకు క్రితమే కొన్ని ఋజువులను ధ్యానించియున్నాము. దేవుడు ఎందుచేత 24గురు పెద్దలను ఇట్లు ఎన్నుకున్నాడో విశదీకరించబడలేదు. కాని పాతనిబందనలో యాజకులందరి తరపున 24గురు యాజకులు పెద్దలుగా నియమింపబడుట 1దిన.వృ.24:1-18 వచనములలో చదువగలము. మరియు ప్రకటన 21:10-14 వరకు చదువునపుడు నూతన యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము యొక్క గుమ్మముల మీద 12 గోత్రముల నామములు వ్రాయబడియుండుట చూడగలము. మరియు ఆ పట్టణపు ప్రాకారము యొక్క 12 పునాదులపైన 12 అపోస్తలుల పేర్లు వ్రాయబడియున్నట్లు చదువగలము. అయితే ప్రకటన 4:4 ప్రకారము పరలోకమందున్న 24గురు పెద్దలు చేయు7 కార్యములను ఈదగువ వ్రాయబడి యున్నవి.

1. వారు సింహసనములందు కూర్చుని యున్నారు(4:4,11:16-17).
2. వారు దేవుని ఆరాధించుచున్నారు (4:9-11, 5:8-10)
3. దేవుని యెదుట సాగిలపడుచున్నారు ( 4:10, 5:8, 5:14, 11:16, 19:4)
4. తమ కిరీటములను దేవుని యెదుట వేసిరి (4:11)
5. వీరు వీణెలను పట్టుకొనియున్నారు మరియు క్రొత్త పాటపాడుదురు (5:8-10)
6. వారు యాజక ధర్మము చేయుచున్నారు (5:8)
7. యోహానునకు సంగతులను బయలుపరచుచున్నారు (5:5, 7:13-14)

**4:5** నందు 7 దీపములు సింహసనము యెదుట ప్రజ్వలించుచున్నవి. మరియు ఈ 7 దీపములు దేవుని 7 ఆత్మలు అని చూడగలు. మరియు గొఱ్ఱెపిల్లకు కలిగిన 7 కొమ్ములు మరియు 7 కన్నులుకూడ దేవుని 7 ఆత్మలు అయియున్నవి. (5:6). ఈ 7 ఆత్మలు ఒక్కడైయున్న పరిశుద్ధాత్మని సూచించుచున్నవి ఎఫెసీ 4:4-6, 7కొమ్ములు దేవుని శక్తిని సూచించును. అనగా పరిశుద్ధాత్మని పరిపూర్ణత యేసుక్రీస్తు కలిగి యున్నట్లు మనము గ్రహించాలి (యోహాను 3:34, యెషయా 11:2, 42:1-7, 61:1-2, అపో.కా॥ 10:38). 7 ఆత్మలను గురించి 1:4, 3:1 వచనములయందు వ్రాయబడియుండుట కూడ గమనించగలము. 4:1 వచనము ధ్యానించునపుడు 24గురు పెద్దలు సంఘము యొక్క ప్రతినిధులు అని మనము ధ్యానించునపుడు 24గురు పెద్దలు సంఘము యొక్క ప్రతినిధులు అని మనము ధ్యానించాము. అనగా దేవుడు పాత నిబంధన భక్తులలో నుండి మరియు క్రొత్త నిబంధన భక్తులలో నుండి తన కొరకు ఏర్పరచుకొనిన మానవులు.అనగా వీరు యేసుక్రీస్తు రక్తము ద్వార విమోచింపబడినవారు.

**ప్రశ్న : బైబిలులో యేసుక్రీస్తు రక్తము ద్వార విమోచింపబడిన వారు ఎన్ని తెగలుగా (గుంపులుగా) ఉన్నారు?**

**జవాబు :** విమోచింపబడిన వారిని నాలుగు తెగలుగా భాగింపవచ్చును.

1. పాతనిబంధన భక్తులు (అపో.కా॥ 7:38, హెబ్రీ 11:1-40,12:1).
2. క్రొత్త నిబంధన భక్తులు (మత్తయి 16:18, 1కొరింథీ 12:27-28, ఎఫెసీ 1:20-23, 2:14-22, 4:12-16, 5:21-32, కొలస్సీ 1:18, 24). ఈ గుంపును క్రీస్తు తానే ప్రారంభించాడు. మరియు తానే తన యెదుట నిలబెట్టుకొనును (ఎఫెసీ 5:27, 1థెస్స 4:16).
3. 144000 మంది ఇశ్రాయేలు ప్రజలు (ప్రకటన 7:1-8, 14:1-5). వీరి వివరణలు మరియు ఋజువులను మన తదుపరి వాక్య ధ్యానములో పఠించుకుందాము.
4. శ్రమలు మరియు మహా శ్రమలు కలుగు 7 సంవత్సరముల కాలములోని గొప్ప సమూహము. వీరు పాత నిబంధన యందలి భక్తులు కారు. మరియు వీరు క్రొత్తనిబంధన సంఘమునందలి వారు కారు. ఎందుచేతననగా వీరు సంఘము పరలోకమునకు ఆరోహనమైన పిమ్మట రక్షణ పొందుకొనినవారు. ఇట్టి సత్యమునకు ఋజువులను 7:9-17, 14:13, 15:2-4, 20:4 నందు చదువగలము. ఈ వాక్య భాగముల యొక్క వ్యాఖ్యానములను ఆయా భాగములయందు చదువండి.

**4:6** నందు స్పటికమును పోలిన గాజు వంటి సముద్రమున్నట్టుండెను. ఈ గాజు వంటి సముద్రము గురించి 15:2-4 నందు కూడ చదువగలము. అనగా దేవుని సింహసనమున్న గది ఒక్క అడుగు భాగము గురించి ఇచ్చుట చెప్పబడియున్నది (1రాజులు 7:23-26, 2దినవృ 4:2-15)

**4:7** నందు "నాలుగు జీవులు" అని చదువుచున్నాము. గ్రీకు భాషలో జోవా అని వ్రాయబడియున్నది. ఇవి ప్రకటన 13:1-18, 14:9-11, 15:2, 16:10 17:1-18, 19:19-20 నందు వ్రాయబడిన మృగములు కావు. ఈ నాలుగు జీవులు నిజమైన దేవదూతలై యున్నారు (4:6-8). వీరు సామాన్యమైన దూతలు కారు (5:1-12) వీరు సెరాపులు కారు (యెషయా 6:1-8). వీరు కెరూబులు కారు (యెహెజ్కేలు 1:4-28, 10:1-22). వీరు విమోచన పొందిన 24గురు పెద్దలు కాకుండ ప్రత్యేక దూతలైయున్నారు (4:9-11).

**ప్రశ్న : నాలుగు జీవులు చేయు పనులను వివరించుము.**

**జవాబు :** 1. వారు దేవుని పరిశుద్ధతను ప్రకటించుచున్నారు (4:4-8).
2. వారు గొఱ్ఱెపిల్ల యెదుట సాగిలపడి ఆరాధించుచున్నారు (5:8-10)
3. వీరు వీణెలను వాయించుచు క్రొత్త పాట పాడుదురు (5:8-10).ఇంగ్లీషు బైబిలులో చదివి గ్రహించుడి.
4. 24గురు పెద్దలతో పాటు వీరు కూడ దూపద్రవ్యములతో నిండిన సువర్ణ పాత్రలు కలిగి యున్నారు. అనగా పరిశుద్ధుల ప్రార్థనలను వీరు కూడ దేవునికి సమర్పించుచున్నారు (5:8-10). ఇంగ్లీషు బైబిలులో చదివి గ్రహించుడి.
5. వీరు గుఱ్ఱలపై కూర్చున్న వారిని పిలుచుచున్నారు (6:1-8).
6. ఈ నాలుగు జీవులలో ఒక జీవి 7 దేవుని ఉగ్రత పాత్రలను ఏడుగురు దూతలకు ఇచ్చెను (15:7).
7. ఇతరులు దేవుని ఆరాధించుటవీరు విందురు (14:3)

**4:8** నందు నాలుగు జీవులు దేవుని ఆరాధించు మాటలను చదువగలము. ఇది పరలోకమందలి స్వరము. ప్రకటన గ్రంథములో స్వరములను అనేక చోట్ల చదువగలము. ప్రకటన గ్రంథమునందలి మొదటి 70 పరలోక స్వరములు ఈ దిగువ వ్రాయబడినవి.

4:8, 7:12, 11:19, 17:7, 21:9, 4:11, 7:13, 12:10, 17:15, 22:6, 5:2, 7:14, 14:2, 18:2, 22:9, 5:5, 8:5, 14:7, 18:4, 2:10, 5:9, 8:13, 14:8, 18:21, 2:20, 5:12, 9:14, 14:9, 19:1 5:13, 10:3, 14:13, 19:3, 5:14, 10:4, 14:15, 19:4, 6:1, 10:6, 14:18, 19:5, 6:3, 10:8, 15:3, 19:6, 6:5, 10:9, 16:1, 19:9, 6:6, 10:11, 16:5, 19:10, 6:7, 11:1, 16:7, 19:17, 6:10, 11:12, 16:17, 21:3, 7:3, 11:15, 16:18, 21:5, 7:10, 11:17, 17:1, 21:6

ప్రకటన 4:9-11 నందు పరలోకమందున్న ఆరాధన చదువుచున్నామ. ప్రకటన గ్రంథములో ఇతర భాగములలో కూడ పరలోకమందలి ఆరాధన చూడగలము (1:5-6, 1:17, 5:8-14, 7:9-17, 8:3, 11:15-19, 12:10-12, 14:1-5, 15:1-8, 19:1). 4:11 నందు 24గురు పెద్దలు తమ కిరీటములను ఆ సింహసనము ఎదుట వేసినట్లు చదువుచున్నాము. అనగా దేవుడే కిరీటములు ఇచ్చినారని ఒప్పుకుంటున్నారు. వీరు విమోచింపబడినవారు.

**ప్రశ్న : 4:11 సృష్టి ఎందుకు సృష్టింపబడెను ? అను ప్రశ్నకు జవాబు ఇందు చూడగలము.**

**జవాబు :** దేవుడు సమస్తమును తన చిత్తమును బటిట సృష్టించెను (4:11).

## 5వ అధ్యాయము

**5:1-4 నందు ఒక గ్రంథము చూడగలము. ఈ గ్రంథము గురించి 10:1-11 నందు కూడ చూడగలము. ఈ గ్రంథము లోపల వ్రాయబడి యున్నది మరియు 7 ముద్రలు కలిగియున్నది. ఈ ముద్రలు విప్పినపుడు ఈ గ్రంథమునందలి విషయములు బయలు పరచబడును.**

**5:1 నందు ఒక బలిష్టుడైన ఒక దేవదూత బిగ్గరగా ప్రచురించుచున్నాడు. ప్రకటన గ్రంథమునందు...**

**1. గుర్తు తెలియని 26గురు దూతలు ప్రకటన గ్రంథములో చూడగలము.**
**2. 15 మంది మానవులు 15 గురు దూతలుగా పేర్కొనబడియున్నారు**
**3. క్రీస్తు కూడ దూతగా పేర్కొనబడియున్నాడు (8:2-6, 10:1, 11:3)**
**4. సాతానుడు (లూసిఫర్) ఒక దూత అయి యున్నాడు (12:1-9)**
**5. మిఖాయేలు ఒక దూత అయియున్నాడు (12:7-10)**
**6. లెక్కింప జాలని దూతలుకూడ ఉన్నట్లు ప్రకటన గ్రంథములో చూడగలము (3:5, 5:11, 7:11)**

**5:2 నందు బలిష్టుడైన దూత బిగ్గరగా ప్రచురించుచున్నాడు. ఇట్లు "బిగ్గరగా" లేక "గొప్ప స్వరము" లేక "గొప్ప శబ్దము" అనునట్టి మాటలు ప్రకటన గ్రంథము నందు 13 పర్యాయములు వ్రాయబడియున్నవి. (5:2, 5:12, 6:10, 7:2, 7:10, 8:13, 10:3, 12:10, 14:7, 14:9, 14:15, 14:18, 19:17).**

**5:3 నందు "ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని శక్తి లేక పోయెను" అని చదువుచున్నాము. అనగా యోహాను పరలోకమందు వీటిని చూచుచున్నాడు. అనగా పరలోకమందు యోహాను తన స్మృహలో ఉన్నాడు కనుక మానవులు పరలోకమందు తమ స్మృహలో ఉంటారని మనము నేర్చుకోగలము. బైబిల్ పఠనములో**

**1. మానవులు పరలోకమందు స్మృహలో ఉంటారు (5:3, 5:13, 6:9-11, 12:12, 13:6 హెబ్రీ 12:23, 2కొరింథీ 5:8).**
**2. భూమి మీద మానవులు స్మృహలో ఉంటారు (5:3, 5:13, 12:12, 13:14)**
**3. భూమి క్రింద మానవులు స్మృహలో ఉంటారు దుష్టులు తమ శరీర మరణము తరువాత భూమి క్రిందున్న పాతాళమునకు వారు కొనిపోబడుదురు. వారు అచ్చట స్మృహలో ఉంటారు (5:3, 5:13, 20:11-15, లూకా 16:19-31, యెషయా 14:9, ద్వితి 32:22, కీర్తన 9:17, 18:5, 116:3, సామెతలు 15:24).**

**(14వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

# 14. మీకు అసాధ్యమైనది ఏదియు నుండదు

– మత్తయి 17:21



**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)

**"వారు జనసమూహమునొద్దకు వచ్చినప్పుడు ఒకడు ఆయనయొద్దకు వచ్చి ఆయనయెదుట మోకాళ్లూని – ప్రభువా, నా కుమారుని కరుణింపుము; వాడు చాంద్రరోగియై మిక్కిలి బాధపడుచున్నాడు; ఏలాగనగా అగ్నిలోను నీళ్లలోను తరుచుగా పడుచున్నాడు; నీ శిష్యులయొద్దకు వానిని తీసికొని వచ్చితిని గాని వారు వానిని స్వస్థపరచలేకపోయిరని చెప్పెను. అందుకు యేసు – విశ్వాసములేని మూర్ఖ తరమువారలారా, మీతో నేనెంతకాలము ఉందును? ఎంతవరకు మిమ్మును సహింతును? వానిని నా యొద్దకు తీసికొనిరండని చెప్పెను. అంతట యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలిపోయెను; ఆ గడియనుండి ఆ చిన్నవాడు స్వస్థతనొందెను. తరువాత శిష్యులు ఏకాంతముగా యేసునొద్దకు వచ్చి – మేమెందుచేత దానిని వెళ్లగొట్టలేకపోతిమని అడిగిరి. అందుకాయన – మీ అల్పవిశ్వాసము చేతనే; మీకు ఆవగింజంత విశ్వాసముండినయెడల ఈ కొండను చూచి – ఇక్కడనుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను."** – మత్తయి 17:14-21

పై వాక్యభాగములో యేసుప్రభువునొద్దకు ఒకడు తన కుమారుని స్వస్థత కొరకు వస్తాడు. యేసుప్రభువు శిష్యులు ఆ కుమారుని స్వస్థపరచలేకపోతారు. అప్పుడు ప్రభువు శిష్యులను చూచి విశ్వాసములేని మూర్ఖతరమువారలారా అని గద్దించి చాంద్ర రోగియైన కుమారునిలో ఉన్న దయ్యమును గద్దింపగా అది వాననిని విడిచి వెళ్లిపోతుంది. ఆ గడియలోనే ఆ కుమారుడు స్వస్థత పొందుతాడు. శిష్యులు యేసు ప్రభువు దగ్గరకు వచ్చి మేమెందుకు ఆ దయ్యమును వెళ్లగొట్టలేకపోతిమని ప్రశ్నిస్తారు. అప్పుడు మీలో ఉన్న అల్ప విశ్వాసము వలననే అంటూ మీలో ఆవగింజంత విశ్వాసముంటే మీకు అసాధ్యమైనది ఏదియు ఉండదు. ఈ కొండను చూచి ఇక్కడనుండి అక్కడకు పొమ్మంటే అది పోతుందని అంటాడు. ప్రభువు ఆవగింజంత విశ్వాసమని ఎందుకన్నాడని ఆలోచించాను. ఆవగింజలో అసలు ఖాళీ ఉండదు. అంటే మనలో సంపూర్ణమైన విశ్వాసముండాలి. విశ్వాసము లేకుండా దేవుని కిష్టులుగా ఉండలేము.

**"విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా."**

– హెబ్రీ 11:6

యేసుప్రభువు శిష్యులకు విశ్వాసముంది గాని పరిపూర్ణముగా లేదు. అల్పవిశ్వాసముతో ప్రార్థన చేస్తే ఆ కుమారుడు స్వస్థత పొందలేదు. అందుకే ప్రభువు ఆవగింజంత విశ్వాసముంటే మీకు అసాధ్యమైనది ఏదియు ఉండదని నిశ్చయముగా చెపుతున్నాను అంటాడు. ఏ గింజలో చూసినా కొద్దిగా ఖాళీ ఉంటుంది గాని ఆవగించను చూస్తే ఏమాత్రము ఖాళీగా ఉండదు. అలాగున మనము సంపూర్ణమైన విశ్వాసము వెదకే వారికి ఫలము దయచేస్తాడని నమ్మాలి. యేసుక్రీస్తు సర్వశక్తిగల దేవుడని ఆయనకు అసాధ్యమైనది ఏదీ లేదని నమ్మినవారికి అసాధ్యమైనది ఏదీ ఉండదు. ఎందుకంటే యేసుప్రభువే నాయందు విశ్వాసముంచువాడు నాకంటే గొప్ప కార్యములు చేస్తాడని చెప్పాడు. మన విశ్వాసము దేవుని ఘనపరుస్తుంది. దేవుడు మన విశ్వాసమును గౌరవిస్తాడు. విశ్వాసము పరలోకమును భూమిని కలిపే టెలిఫోన్ లైన్. విశ్వాసహితమైన ప్రార్థనకు అసాధ్యమైనది ఏదీ లేదు. ఏలీయా మనవంటి స్వభావముగలవాడయినప్పటికి విశ్వాసముతో ప్రార్థించినప్పుడు మూడున్నర సంవత్సరములు వర్షము పడలేదు. తిరిగి ప్రార్థించినపుడు ఆకాశము వర్షమిచ్చింది.

**"విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును."** – యాకోబు 5:15

**"నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహు బలముగలదై యుండును. ఏలీయా మనవంటి స్వభావముగల మనుష్యుడే; వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా మూడున్నర సంవత్సరముల వరకు భూమిమీద వర్షింపలేదు. అతడు మరల ప్రార్థన చేయగా ఆకాశము వర్షమిచ్చెను, భూమి తన ఫలము ఇచ్చెను."**

– యాకోబు 5:16-18

అందుకే శిష్యులు ప్రభువా, మా విశ్వాసము, ప్రార్థన జీవితము వృద్ధిచేయుమని అడిగారు. ప్రభువు వారితో అనేక విషయములు ఉపమానరీతిగా బోధిస్తు వారిని ఆత్మలో బలపరచాడు. ప్రభువు శరీరధారిగా ఉన్నప్పుడు, మూడున్నర సంత్సరాల ఆయన పరిచర్యలో శిష్యులు ఆయనతోనే ఉన్నారు. ఆయన చేసిన అద్భుతములన్నీ చూశారు కాని వారిలో పరిపూర్ణమైన విశ్వాసము లేనందున అద్భుతములు చేయలేకపోయారు. కాని ప్రభువు సిలువ మరణము, పునరుత్థానము తరువాత వారు పరిశుద్ధాత్మకొరకు ఏకమనస్సుతో ప్రార్థించి పరిశుద్ధాత్మ శక్తిని పొందుతారు. అప్పుడు వారు అనేక గొప్ప కార్యములు జరిగించి ప్రభువుకొరకు హతసాక్షులయ్యారు. మూగ, చెవిటి దయ్యమును వెళ్లగొట్టలేకపోయినవారు ప్రార్థన చేస్తే భూమి కంపించింది. చెరసాల తలుపులు తెరుచుకున్నాయి. ఒక్క ప్రసంగము చేస్తే వేలమంది రక్షింపబడ్డారు. పేతురు నీడపడితే రోగులు బాగయ్యారు. యేసు నామములో అనేకమైన అద్భుతములు జరిగించారు. అందుకే ప్రభువు – మీకు ఆవగింజంత విశ్వాసముండినయెడల మీకు అసాధ్యమయినది ఏదియు నుండదని నిశ్చయముగా చెప్పుచున్నాను అంటాడు.

విశ్వాస సహితమైన ప్రార్థనకు అసాధ్యమైనదంటూ లేనేలేదు. విశ్వాసము అంటే దేవుని మాటను ఉన్నదున్నట్లుగా నమ్మడమే. విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది. సంపూర్ణ విశ్వాసముగలవాడు ఏనాడు సందేహపడడు. దేవునియొద్దకు వచ్చేవారు మొదట దేవుడున్నాడని నమ్మాలి. తనను వెదకువారికి ఫలమిస్తాడని నమ్మాలి. నీవు నమ్మితే దేవుని మహిమను చూడగలవు. నీ నమ్మిక చొప్పుననే నీకు కలుగుతుంది. మన ప్రార్థన సంపూర్ణ విశ్వాసముతో మిళితమైనప్పుడు మనకు అసాధ్యమైనదంటూ ఏదీ ఉండదు. పరలోకరాజ్యముయొక్క తాళపుచెవులు యేసుక్రీస్తు మనకిచ్చాడు. నీకు ఎంత సహాయము కావాలంటే అంత తీసికోవచ్చు. యేసుక్రీస్తు సంతకము చేసి ఇచ్చిన చెక్కును విశ్వాసముద్వారా పొందాలి. ఈ లోకమును జయించే విజయము మన విశ్వాసమే. భక్తులు విశ్వాసముద్వారా రాజ్యములు జయించారు నీతి కార్యములు జరిగించారు. వాగ్దానములు పొందారు. సింహముల నోళ్లను మూశారు. అగ్నిబలమును చల్లార్చారు. ఖడ్గధారను తప్పించుకున్నారు. యుద్ధములో పరాక్రమశాలురై అన్యుల సేనలను పారద్రోలారు. దేవునికి స్తోత్రం. దేవుని శక్తిమీద ఆధారపడేవారు, ఆయన వాగ్దానములు ఉన్నవి ఉన్నట్లుగా నమ్మేవారు తప్పకుండ వాటి నెరవేర్పు చూడగలరు. అందుకే ప్రభువు – మీలో పరిపూర్ణమైన విశ్వాసముంటే మీకు అసాధ్యమైనది ఏదీ లేదు అని నిశ్చయముగా చెప్పుచున్నానంటాడు. – మీలో ఆవగింజంత విశ్వాసముంటే ఈ కొండను చూచి ఇక్కడనుండి అక్కడకు పొమ్మంటే అది పోతుందని చెపుతాడు.

**"నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."**

– యోహాను 14:12

వాక్యము ధ్యానిస్తున్న ప్రియ విశ్వాసీ, నీ సమస్య ఏదైనా నీలో విశ్వాసముంటే నీ ప్రార్థనలకు విశ్వాసము జోడిస్తే అసాధ్యముగా కనిపిస్తూ నిన్ను భయపెట్టే ప్రతి పరిస్థితిని దేవుడు నీకు సుసాధ్యముగా మార్చివేస్తాడు. అది ఎంలాంటి యోర్దాను అయినను ఎర్ర సముద్రమయినను ఆయన నీ ముందు ఆరిన నేలగా చేయగలడు. మీలో పరిపూర్ణమైన విశ్వాసముంటే మీకు అసాధ్యమైనది ఏదీ ఉండదు. దేవునికి స్తోత్రం. హల్లెలూయ!



**దేవునికి స్తోత్రం. క్రైస్తవులకు సుపరిచితమైన పేపరు అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని విషయాలను ప్రాంతం, వర్గం డినామినేషన్, పెద్ద, చిన్న సంఘాలు అనే బేధాబిప్రాయం లేకుండ పరిశీలిస్తూ, పరీక్షిస్తు, ప్రోత్సహిస్తున్న బ్రదర్ వైకెయార్ మరియు వారి పత్రికా కుటుంబ సభ్యులకు 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ, సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా 'క్రైస్తవనాడు' పత్రికకు దేవుని దీవెనలు మెండుగా కలుగునుగాక.**

– పాస్టర్ ఎస్.వి.పి.డి.ప్రభాకర్ మరియు కుటుంబం

**ఆనందపురం ఫెలోషిప్ ప్రెసిడెంట్,** భీమిలి, విశాఖ జిల్లా.

# భూత వైద్యుడు



**డా.పి.బి.మనోహర్**
తెనాలి

**జా**న్ ప్యాటన్ గారు సౌత్ సీ ఐలాండ్స్‌లో సువార్త ప్రకటించుటకు వెళ్లారు. అక్కడి ప్రజలు ఎవరూ సువార్తను వినలేదు. ఆ ఊరిలో ఉండే ముగ్గురు భూత వైద్యులు తమకు మాంత్రిక శక్తులు ఉన్నవని ప్రజలను భ్రమ పెట్టుచూ తమ పబ్బం గడుపుకునేవారు. ప్యాటన్ గారు వెళ్లుట వలన వారి వృత్తికి దెబ్బ తగిలినది. అందువల్ల తమ మాంత్రిక శక్తి చేత ఆదివారము లోపు ప్యాటన్‌ను చంపుతామని అందరి ముందు ప్రతిజ్ఞ చేసారు.

ప్యాటన్ గారిపై మంత్రము ప్రయోగించుటకు అతడు ఎంగిలి చేసిన పండ్లు కావాలని కోరారు. దానికి సమ్మతించి మూడు అరటి పండ్లను కొంచెము కొరికి ఆ ముగ్గురికి ఇచ్చారు.

వారు దానితో మంత్ర ప్రయోగము చేసారు. ఆదివారము ఉదయము ప్యాటన్ గారు చిరునవ్వుతో ఆ గ్రామములోకి ప్రవేశించారు. ప్రజలంతా ఆశ్చర్యముతో ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. గ్రామ పెద్దలు మాంత్రికులను సమీపించి మీరెందుకు ఆ తెల్ల దొరను చంపలేకపోయారు? అని ప్రశ్నించారు. వారు 'మేము అన్నీ మంత్రములు ప్రయోగించినాము. ఆ తెల్ల దొర దేవుడు మా దేవతల కంటే శక్తిగలవాడు. అందువలన అతనిని చంపలేకపోయాము" అన్నారు. ఈ సంఘటన తరువాత ప్యాటన్ గారి పరపతి పెరిగింది. ఆయన చెప్పే దేవునికి భయపడుట ప్రారంభించారు. అనేకులు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు.

# మూడు దశాబ్దాల చరిత్ర.. నర్సింగ్ విద్యలో అగ్రగామి సంస్థగా..సెయింట్ లూక్స్..!

● కార్పొరేట్ ట్రైనింగ్, కార్పొరేట్ ప్లేస్‌మెంట్‌లో అగ్రస్థానం ● 30 ఏళ్ల ప్రస్థానం... ఆరువేల మందికి ఉద్యోగాల కల్పన



Late. Rev. Dr.M. Peterson Luke
MS, MT, PhD
Founder St. Lukes's Group

ఆంధ్రప్రదేశ్‌లో నర్సింగ్ విద్యంటే ఠక్కున గుర్తొచ్చేవి సెయింట్ లూక్స్ విద్యాసంస్థలు. 30 ఏళ్లుగా నిరంతర విద్యాప్రస్థానం కొనసాగిస్తూ దేశ, విదేశాల్లో ఎందరో ప్రముఖుల చేత ప్రశంసలు అందుకున్న ప్రముఖ విద్యాసంస్థలుగా స్థానం సంపాదించాయి. నగరంలోని దసపల్లా హిల్స్, డాబాగార్డెన్స్ ప్రాంతాలలో సువిశాల భవనాలలో కొలువుతీరి విద్యాబోధన, శిక్షణలో తమకంటూ ప్రత్యేకతను చాటుకున్నాయి. నగరంలోని ఎండాడ ప్రాంతంలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 7.5 ఎకరాల సొంత సువిశాల క్యాంపస్ కలిగున్నాయి ఈ సంస్థలు. అక్కడ కూడా క్లాసులను నిర్వహిస్తున్నారు. అక్కడ పూర్తిస్థాయి మౌళిక సదుపాయాలు కల్పనకు తగురీతిన శరవేగంగా ముందుకు సాగుతున్నాయి సెయింట్ లూక్స్ విద్యాసంస్థలు. అదే ప్రాంగణంలో నర్సింగ్ విద్యాబోధనతోపాటు గేమ్స్, స్పోర్ట్స్, మ్యూజిక్, క్లాసులు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహిస్తూ శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తున్నారు యాజమాన్యం! హాస్పిటల్స్‌లో నిర్వహిస్తున్న శిక్షణలో పొందుతున్న పనిఒత్తిడి నుండి సులభంగా బయటపడడానికి ఈ కార్యక్రమాలు తమకెంతో దోహద పడుతున్నాయంటున్నది విద్యార్థుల మాట. ఈ సువిశాల ప్రాంగణంలోనే భవిష్యత్‌లో స్కిల్ డవలప్‌మెంట్, హాస్పిటల్ ఏర్పాటుకు యాజమాన్యం రూపకల్పన చేస్తున్నారు. సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యాసంస్థలు ఎందరో నర్సింగ్ నిపుణులను తయారుచేస్తూ దేశ, విదేశాల్లో ఉద్యోగాలు కల్పించడంలో అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. కార్పొరేట్ ట్రైనింగ్, కార్పొరేట్ ప్లేస్‌మెంట్‌కు యాజమాన్యం పెద్దపీట వేస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒకసంస్థను నెలకొల్పి ప్రతినెలా లక్షలాది రూపాయల జీతం అందుకునే అవకాశాన్నీ కల్పించారు. విద్యారంగంలో వ్యాపారధోరణి విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో దానికి తావులేకుండా సేవే మార్గంగా భావించిన ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను స్ఫూర్తిదాతగా తీసుకొని ఆ మహనీయురాలి బాటలో పయనిస్తున్నారు.

**సెయింట్ లూక్స్ విద్యాసంస్థలను గురించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.డి.ఫ్లోరెన్స్ నైటింగేల్ మాటల్లోనే...**

**ప్రపంచంలో నర్సింగ్ సేవలకు మించిన సేవ మరొకటి లేదని ఆమె అన్నారు.**

### ● నర్సింగ్ ఉద్యోగులకు లక్షల్లో జీతాలు

దేశ, విదేశాల్లో నర్సులుగా పనిచేస్తున్న వారికి లక్షల్లో జీతాలు పొందుతున్నారని ఫ్లోరెన్స్ నైటింగేల్ స్పష్టం చేశారు. విదేశాల్లో పనిచేస్తున్న వారికి ఉద్యోగం చేరిన మొదట్లోనే నెలకు లక్షా50వేల రూపాయలు జీతం ఉంటుందని ఇది 4.5లక్షల వరకు పెరుగుతుందని చెప్పారు. ఇంగ్లాండ్, అమెరికా, స్కాట్లాండ్, మిడ్‌వర ల్డ్, ఆస్ట్రేలియా, సింగపూర్, గల్ఫ్ లాంటి అనేక ప్రపంచ దేశాలలో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు.



### ● నర్సింగ్ కోర్సులలో ఉన్నత విద్య

బియస్సీ నర్సింగ్ తర్వాత ఎంఎస్‌సి పిహెచ్‌డి లాంటి ఉన్నత చదువులు చదువుకోవడానికి ఎంతగానో అవకాశం ఉందని ఈ కోర్సులు పూర్తిచేసినవారు ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ విద్యాసంస్థలలో లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైస్ ప్రిన్సిపల్, డీన్ తదితర ఉద్యోగాలు, పదోన్నతులు పొందవచ్చని అన్నారు.

### ● ఎంబిబిఎస్ డాక్టర్ల మాదిరిగానే ప్రైవేట్ ప్రాక్టీస్ చేయవచ్చు

బియస్సీ నర్సింగ్ చదివిన తర్వాత ఎంబిబిఎస్ డాక్టర్ల మాదిరిగానే ప్రైవేట్ హెల్త్‌కేర్ క్లినిక్‌ల ద్వారా నర్సింగ్ ప్రైవేట్ ప్రాక్టీస్‌ను ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం చేసుకోవచ్చని వివరించారు. ఇది పూర్తిగా మన తెలుగు రాష్ట్రాలలో అమలలోఉన్నప్పటికీ స్పందన లేకపోవడం తో ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పద్ధతిని అభివృద్ధి చేయడానికి, ప్రోత్సహించడానికి కొన్ని ప్రతిపాదనలను ముందుకు తేనున్నదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో నర్సులు ప్రాక్టీస్ చేసుకోడానికి వీలుగా బియస్సీ నర్సింగ్ అనంతరం ఆరు నెలల పాటు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను నిచ్చి స్టాండింగ్ ఆర్డర్ల ప్రకారం వైద్యంచేసే వెసులుబాటును ప్రభుత్వం చేయబోతుందని అన్నారు. డాక్టర్ల మాదిరిగానే వైద్యపరీక్షలు ప్రాథమిక వైద్యం, మందులు రాయడం, డెలివరీ చేయటం లాంటి వైద్యసేవలు చేయడానికి వీలుంటుందని, ఆపరేషన్లు మాత్రం చేయడానికి అనుమతి ఉండదని చెప్పారు.

### ● సెయింట్ లూక్స్‌లో పలు నర్సింగ్ కోర్సులు

సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యాసంస్థలో నాలుగు సంవత్సరాల బియస్సీ నర్సింగ్, మూడు సంవత్సరాల జనరల్ నర్సింగ్ & మిడ్ వైఫరీ (జిఎన్ఎం), రెండు సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఎంపిహెచ్‌డబ్ల్యూ కోర్సులు మహిళల కోసం బోధిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పురుషులు మరియు మహిళలు కోసం బిఎస్‌సి నర్సింగ్ కోర్సు, విజయా లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో అందుబాటులోకి ఉందని చెప్పారు. ఆధు నాతన లైబ్రరీ, అనుభవజ్ఞులైన లెక్చరర్లు, అన్ని సదుపా యాలు కలిగిన ల్యాబ్‌లు, గేమ్స్, స్పోర్ట్స్, యోగా లాంటి ఎన్నో ప్రత్యేకతలతో ఉన్నత విద్యాబోధన అందిస్తున్నామని వివరించారు.

### ● ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు ఆశాదీపం

బడుగు, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు అండగా సెయింట్ లూక్స్ విద్యాసంస్థలు ఉన్నాయని అన్నారు. వారు విద్యాపరం గా, ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన నేపథ్యంలో వారిని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి ప్రత్యేక బోధన, శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పించడం తమకు గర్వ కారణమని చెప్పారు.

### ● ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ

ఇంగ్లీష్ భాషపై పట్టు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ఆధారపడే వారి భవిష్యత్తు ఉంటుంది కాబట్టి సెయింట్ లూక్స్‌లో చదివిన విద్యార్థినీ, విద్యార్థులకు స్పెషల్ కోచింగ్ సదుపాయం కల్పిస్తున్నాం. దీనికోసం ప్రత్యేకంగా అమెరికా నుండి అధ్యాపకులను రప్పించి ఇంగ్లీష్ పరిజ్ఞా నాన్ని, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను ప్రపంచ పోటీకి తగ్గట్టుగా వారికి అందిస్తూ ఏకకాలంలో నర్సింగ్ విద్య, ఇంగ్లీష్‌పై పట్టు సాధించే విధంగా విద్యాబోధన చేస్తున్నామని చెప్పారు.

### ● కార్పొరేట్ ట్రైనింగ్

తమ సంస్థలో కోర్సులు అభ్యసిస్తున్న వారికి అపోలో, పినాకిల్, పినాకిల్ హెచ్‌సిజి లాంటి ప్రముఖ కార్పొరేట్ హాస్పటల్స్‌తో బాటు కెజిహెచ్, నిమ్స్ లాంటి ప్రభుత్వ ఆసుపత్రులలో ట్రైనింగ్ ఇప్పిస్తున్నామని దీంతోబాటు అక్కడ వారు అనేక నర్సింగ్ సేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ రంగంలో నగరంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దుకుంటున్న విమ్స్‌లో 2016 నుండి తమ సంస్థకు చెందిన విద్యార్థులే శిక్షణ, నర్సింగ్ సేవలు అందించడం తమకు గర్వకారణమని వివరించారు.

### ● నూరుశాతం ప్లేస్‌మెంట్ సదుపాయం

తమ సంస్థలో అన్ని కోర్సులలో చదివిన వారందరకీ నూటికి నూరుశాతం ఉద్యోగాలు కల్పించడం జరుగు తుందని అన్నారు. కోర్సు పూర్తికావడానికి ఇంకా మూడు నెలలు ముందే క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించిన వారందరిని ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. దేశ, విదేశాలలో పనిచేయడానికి ఉద్యోగాలు కల్పిస్తున్నా మని విదేశాలల్లో పనిచేసే నర్సులకు లక్షా50వేల నుండి 4.5లక్షల వరకు జీతం అందుకునే అవకాశం కల్పిస్తున్నా మని వివరించారు. దీనికోసం ప్రత్యేకంగా సెయింట్ లూక్స్ ఇంటర్నేషనల్ నర్సింగ్ సొల్యూషన్స్ (ఎస్ఎల్ఐఎన్ఎస్)ను ఏర్పాటు చేశామని చెప్పు కొచ్చారు. ఇప్పటికే గత 30 ఏళ్లుగా 6వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు.

### ● రాష్ట్రేతర విద్యార్థినీ, విద్యార్థులకు బోధన, శిక్షణ

ఆయా కోర్సులలో ప్రవేశాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక అనేక ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు తమ సంస్థలో చేరుతున్నారని అన్నారు. కేరళ, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, బీహార్, గుజరాత్, ముంబై, అండమాన్, నార్త్ ఈస్టర్న్ స్టేట్స్ నుండి ప్రత్యేకంగా తమ కాలేజ్‌లలో చేరుతున్నారని వారికోసం అన్ని రకాల సదుపాయాలు ఇక్కడ కల్పించామని అన్నారు. మరిన్ని వివరాలకు దసపల్లా హిల్స్‌లోను, డాబాగార్డెన్స్‌లోగల తమ కాలేజీలలో 0891-2565364, 9948341493 మరియు 9848199414 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ చెప్పారు.

ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్
కంచరపాలెం, విశాఖపట్నం - 7
Estd.1948



13వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు మా శుభములు తెలియజేస్తున్నాం. - డీకన్ బోర్డ్, సంఘ పెద్దలు మరియు విశ్వాసులు

'క్రైస్తవనాడు' పేపరు మరియు 'రాజ్ ఎన్ రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్' పరిచర్యల కొరకు కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకో మనవి - ఎడిటర్.

ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్
రుద్రవారి వీధి, విశాఖపట్నం - 1.




12 సం॥రాలు పూర్తిచేసుకున్న 'క్రైస్తవనాడు' పేపరుకు మా అభినందనలు - డీకన్ బోర్డ్, సంఘ పెద్దలు మరియు విశ్వాసులు



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.